
# నిలువుటద్దం

## 1



బాల్యదశలో ఉండగా సుబ్బలక్ష్మిని చూచినవా రెవ్వరైనా, కథానాయిక కాగల కళ్యాణ గుణాలతో అవతరించిందని ఊహించలేరు. జీవిత పరిస్థితీ, కుటుంబయోగ్యతా, తలిదండ్రుల వైఖరీ, తన వ్యక్తిత్వమూ, తక్కిన వాతావరణమూ, అన్నీ ఆమెకు ప్రతికూలాలుగానే పరిణమించినాయి. ఐనప్పటికీ పుట్టినందు కొక విధమైన ప్రసిద్ధిలేకుండా నిద్రపోగూడదని ఆమె ప్రతిజ్ఞ చేసుకుంది.

ఆమె తండ్రి సర్వసాధారణుడైన రైల్వే ఉద్యోగి. లోకతిరస్కారానికి అస్పదుడు కాకుండా, అంటే - అంత బీదవాళ్ళ క్రింద పరిగణింపబడకుండా కాలం గడిపే గట్టి మర్యాదస్థుడు. అందవికారాల్లో అగ్రగణ్యుడైనప్పటికీ అధికరసికుడై "వీరబాహు" వనే పేరుకు విభవాన్ని కూర్చినాడు. పూర్వకాలంలో వీరబాహు వొకడు హరిశ్చంద్ర నాటకంలో వేషానికి ఒప్పుకున్నందున శ్మశానాధికారిగా ఉండి, విశ్వామిత్రుని అనుగ్రహానికి లొంగవలసి వచ్చింది. మీ రంతా నమ్ముతారో, నమ్మరో! కాని, యీ వీరబాహువు స్వసామర్థ్యంచేత సంసారాన్నే శ్మశానంగా మార్చి తిరుగుతాడు గనుక సభ్యుడనిపించుకునే అదృష్టం పట్టింది. ఏమైనా అవకతవక లుండడం మానవస్వభావమే కాబట్టి, అతడి విషయంలో మన మంతగా నొక్కి పలుకవలసిన అగత్యం లేదు. చాటుమాటున కొంద ఱతన్నిగూర్చి, తాటిచెట్టంత ప్రమాణంగల దయ్యమనీ, నల్లని చింతమొద్దనీ నానావిధాల నిందిస్తారు; సత్యాన్ని గుర్తించి ఆజానుబాహు విగ్రహుని గానీ, నీలమేఘచ్ఛాయగల మహానుభావుడని కానీ అనరు. అందువల్ల అతడాగ్రహించి, ఆయా యిండ్లలో ప్రవేశం దొరకినప్పుడు కసి తీర్చుకోడానికి కొద్దిగా

శ్రీ భమిడిపాటి రామగోపాలం

హస్తలాఘవాన్ని ప్రదర్శిస్తాడు. అప్పటికైనా తమ తప్పు గుర్తించే యోగ్యతలేని లోకులు శాపనార్థాలు పెట్టి అతని ఉసురు పోసుకుంటారు. నడుమ నడుమ ఆకాశరామన్న అర్జీలు పెట్టి, అధికారులతో చెప్పి, ఉద్యోగం ఊడబెరికిస్తారు. కాని, అంత మాత్రానికే అధైర్యపడి ఊరుకునే జాతకమతనిది కాదు. తన శక్తియుక్తులు పూర్తిగా ఉపయోగించకపోతే, అత డర్ధాంగినైనా అమ్మిపెట్టి పోయిన ఉద్యోగాన్ని పునః సేకరిస్తాడు. ఈలోగా కొంత ఆలస్యం జరిగితే, ఆ సమయం వ్యర్థం కాకుండా టికెట్టు లేని తీర్థయాత్రలకు బయలుదేరి, బంధువులయిండ్లలో తిష్ఠలు వేస్తూ తిరిగివస్తాడు. ఎంతెంత దూరాల్లోనో ఉన్న తమ యిండ్లకువచ్చి, అతను బంధుప్రీతి ప్రదర్శించడాన్ని మెచ్చుకోడానికి బదులుగా, ఆ గృహస్థులు మాత్రం తిండిదండుగని తిట్టిపోస్తారు. ఆ సంగతి మాచాయగా గ్రహించి, అత డూరుకోలేక తన సహజగుణమైన హస్తలాఘవాన్ని అంతో యింతో ప్రకటించి తీరుతాడు. అతను రైలెక్కడం చూచా రేమిటా తెలుసుకోడానికి వీలుండనందున, పరోక్షంలో మాత్రమే వాళ్ళు పశ్చాత్తాపపడడానికి అవకాశం చిక్కుతుంది. ఐతే, దొరికిన అవకాశాన్ని సరిగా వినియోగించుకో లేని వాళ్ళ అసమర్థతకతను బాధ్యుడౌతాడా?

సుబ్బలక్ష్మి తల్లి మహాపతివ్రత. భర్త అవసరాన్ని తీర్చడమే ఆమె ఆదర్శం. అందువల్ల ఆమె యేమి పనిచేసినప్పటికీ అది పతివ్రతా ధర్మమే అని గణించే యోగ్యత లేని లోకులను నిర్లక్ష్యంగా చూచి, తన కర్తవ్యాన్ని తాను నెఱవేర్చుకుంటుంది. ఆమె జీవితచరిత్ర స్త్రీజాతి కలంకారమో, వికారమో నిర్ణయించలేక, అందరూ ఘోరమని మాత్రం ఘోషిస్తారు. మన దేశంలో స్త్రీ గౌరవం బొత్తుగా లేదని గట్టిగా తెలుసుకున్న యిల్లాలు కాబట్టి, ఆమె ఆగ్రహాన్ని మ్రింగి, ప్రాణాలు బిగబట్టి, ప్రతిష్ఠగా బ్రదకడాని కారంభించింది. స్త్రీ స్వాతంత్ర్యానికి తానే మార్గదర్శకురాలై చిత్రంగా వ్యవహరిస్తుంటే, అర్థం చేసుకోలేని చేదస్తులంతా ఆమెను హేళనగా చూస్తారు. పోగొట్టుకున్నప్పుడల్లా భర్త కుద్యోగప్రాప్తి కలిగించడానికి చేసే త్యాగమైనా లోకులు గుర్తించలేకపోతే, ఆమె దోషమేముంది?—ఆమె ఉద్దేశంలో కుల మత జాతి విచక్షణలన్నీ బూటకం. అందువల్ల సాధారణంగా మన నల్లవాళ్ళకంటే, తెల్లవాళ్ళే ఆమెకు నచ్చుతారు. ఆ స్వేచ్ఛా, ఆ ప్రేమా, ఆ ఆకర్షణా, ఆ భోగం—అవి మన వాళ్ళలో గగన కుసుమాలని ఆమె చిన్నప్పుడే గ్రహించింది. అంతే కాక, జీవితాంతంలోనైనా తనకున్న సంగీతకళాభిమానం ప్రదర్శించడానికై, ఆమె మనసారా ఒక సన్నాయిపాటకునికి శరీరాన్ని సమర్పించింది. ఈ దేశంలో యిటువంటి కళాభిమానానికి ఆదరణ లేకపోబట్టి, ఆమె పవిత్రక్షేత్రమైన కాశీలో ఆపని సాగిస్తూ అక్కడే నిలిచి పోయింది. ఈ కార్యం జరుగబోయే ముందుగానే ఆమెభక్తిని మెచ్చుకున్న కాశీవిశ్వనాథుని అనుగ్రహంవల్లనే కాబోలు!—సుబ్బలక్ష్మిని కనగానే చావడానికి బదులు, పందెంకొట్టి బ్రదికిందట! అంతకుముందే పుట్టిన మరొక కూతురూ, వెనుక ఒక పిల్లవాడూ ఆ కుటుంబానికి అధికృత కలిగించినారు. ముచ్చటగా ముగ్గురు పిల్లలున్న కాపురంలో కావలసినన్ని వింతలు!—ఆమె చూచిన వింతల్లో అవి జమా, లెక్కా? అందుకోసం జ్ఞానమ్మ పేరామెకు సార్థకం.

జ్ఞానమ్మకూతురు సుబ్బలక్ష్మి మాత్రం సామాన్యురాలని యెవ రనగలుగుతారు? ఆకార మడచీ, రూపు రత్తా ఐనప్పటికీ, అసాధ్యురాలే అయింది. పుట్టినప్పుడు పూర్తి పరీక్షిస్తేగాని, పిల్లో, పిల్లవాడో తేలలేదని మంత్రసాని కూడా అయోమయంలోపడి అఘోరించిందట! ఈ హేతువునుబట్టి, సుబ్బలక్ష్మి ఆడపిల్లయినప్పటికీ, అన్నీ మగలక్షణాలే అలవడుతుందని యెవ రూహించగలుగుతారు.

మగపిల్లలాడే ఆటలన్నిటి మీదా ఆమె కిష్టమెక్కువ. ఆడపిల్లల గుజ్జనగూళ్ళూ, గొబ్బితట్టడాలూ, ఛోరాకట్టలూ, పచ్చీసులూ, పులిజూదాలూ, బొమ్మల పెండ్లిండ్లూ—కేవల పరిశ్రమప్రతికూలాలనీ, సులభాతిసులభాలనీ గ్రహించి, అవి తనవంటి కథానాయకి కనర్హాలని ఆమె తృణీకరించింది. ధీరవీరవనితాగణమైనా మన దేశంలో అలవాటుపడడాని కవకాశం లేని 'సైకిలుసవారీ' అంటే ఆమె ప్రాణం విడుస్తుంది. తోటలూ దొడ్లూ తిరిగి పూలు కోస్తుంది; పండ్లు దొంగిలిస్తుంది. ఐతే ఆమెకు తోటమాలితన మిష్టం లేదు. అబలాజన సహజమైన పూలమీది యిష్టంకూడా లేదు అవి కోయడం మగవాళ్ళ కేకిపించడానికే'—అంటే, వాళ్ళ వాకర్షించి మోసగించడానికేమో?

ఆమె శక్తిసామర్థ్యా లత్యద్భుతాలు; ఎంత చదివినా యేమీ అర్థం కాకపోవడంలో ఆమెదే అగ్రతాంబూలం. అందువల్ల చదువుచెప్పే పంతులమ్మలు ఓడిపోవలసి వచ్చింది తర్వాత, తల్లి దగ్గర శిక్షణ పొందగా పొందగా, మంగలి రంగడు తల గొరిగేపాటం దబ్బున వచ్చింది. తన కభిమాన కళైన సంగీతంలో ప్రవేశం కలిగించడానికి తల్లి ప్రయత్నించి, తుదకు విసిగి విసర్జించింది. సుబ్బలక్ష్మికి సంగీతమంటే తలనొప్పి, కడుపునొప్పి కలిగేది. ఆ నొప్పి క్రమంగా డాక్టర్లకు దుస్సాధ్యమౌతుందని తోచి, సంగీతం మాన్పిస్తే, ఆ రోజున సుబ్బలక్ష్మి అమితంగా సంతోషించింది. ఇంతో అంతో డ్రాయింగులోనూ ఆమె పరిశ్రమచేసింది. వ్రాసి పారవేసిన కార్డులూ, కవర్లూ ఆ డ్రాయింగులో మునిగి తేలేవి. చెట్లూ చేమలూ, యిండ్లూ వాకిండ్లూ, కోళ్లూ, కోతిపిల్లలూ—ఇవన్నీ ఒకదానొకటి పోలి యింపుగా తయారయ్యేవి. తండ్రి నేర్పిన లెక్కల్లో కూడా ఆమె అంతే పాండిత్యాన్ని సేకరించింది. వీలైతే, యెప్పుడుపడితే అప్పుడే చదువు నుంచీ చల్లగా జారుకోడానికి ప్రయత్నించేది. ఎంత కుశలాగ్రబుద్ధి! ఏమి జోక్యబుద్ధి?—ఇన్ని విధాలైన విద్యల్లో పాదరసంవలె ప్రవహించలేకపోయినా, పదేళ్ళ యీడుకే ప్రతిభావంతురాలుగా కనబడడానికి గిల్లిజగడాలు పెట్టుకుంటూ, గింజుకొని యేడుస్తూ, కేరింతలుకొట్టి నవ్వుతూ, ఉన్నచో టొక కాలికి తేస్తూ, ఉద్దండంగా ప్రవర్తించేది.


# ఆధునిక కామశాస్త్రము

స్త్రీ పురుషులకు సంబంధించిన అనేక రహస్య విషయములు, మన ప్రాచీన కామశాస్త్రములనుండియు, పాశ్చాత్యుల కామకళా గ్రంథములనుండియు సేకరింపబడిన పలు సంగతులు తేట తెనుగున విపులీకరింపబడినవి. నూతన దంపతులు చదివి అనుష్ఠింపవలసిన విషయము లనేకములు గలవు. వెల 2-0-0.

# ఇంగ్లీషు విద్యాబోధిని

ఒకరి సహాయ మక్కరలేకయే ఆంగ్ల భాషను తేలికగ నేర్చుకొనుటకు వీలుగ వ్రాయబడినది. 30 దినములలో మంచి భాషాజ్ఞానమును నేర్వవచ్చును. వెల 1-0-0 ఖర్చు వేరు.

**ఈశ్వరి & కో**

**పోస్టుబాక్సు 139 - మద్రాసు**

అవి శారదా చట్టానికి ముందురోజులు. అందుచేత సుబ్బలక్ష్మి వివాహం ఆ యీడులోనే జరుగవలసివస్తే అక్కడ సైతం అఘాయిత్యం తప్పకపోయింది. తల్లిదండ్రులు తమ బాధ్యత తీర్చుకోడాని కెంతో శ్రమపడి కుదిర్చిన సంబంధమైనప్పటికీ, పెండ్లికొడుకు వృద్ధుడనీ, అతనికి తాను కొంత ధనానికి అమ్ముడుపోవడం అన్యాయమనీ, సుబ్బలక్ష్మి స్వయంగా మైక్రోఫోనై, ఊరందఱకూ తెలిసేట్టు ఓపికగా యేడ్చింది. ఆడపిల్లల యేడ్పు వినడానికి వీనులుగానీ జాలి పడడానికి గుండెలుగానీ ఆంధ్రదేశంలో లేకపోబట్టి సరిపోయింది కాని, లేకుంటేనా?............

## 2

పదిహేనేళ్లు నిండుకొచ్చేప్పటికి సుబ్బలక్ష్మి పూర్తిగా మారింది. వయసు తన వింత అందాన్ని బలవంతాన యీడ్చుకొచ్చింది. రూపంలో అభివృద్ధి సమృద్ధిగా కలిగింది. రంగు ముదిరి రాజసాన్ని మార్చింది. అధోపరి అవయవాల్లో విస్తరింపదగినవీ, విజృంభింపదగినవీ శమతమ హద్దులు మీఱినాయి. వంపులూ, నిలువు గీతలూ, మిట్టలూ, పల్లాలూ, వేటికవి స్ఫుటంగా నిలిచేటంతవఱకూ శరీరంలో తీరుకున్నాయి. కళ్లు, క్రొత్తక్రొత్త చూపుల కలవాటుపడినాయి. మఱికీ పదార్థాల మీద మోహం తగ్గి, నాజూకు వేషాలపై మోజు హెచ్చింది. తల్లిదండ్రులు వెరగా దిగ చూచి "సుబ్బలక్ష్మి శుభలక్షణాలు నేర్చుకుంది; విభవాన్ని అనుభవించే విలక్షణ రూపంతో కండ్ల పండువుగా కనబడుతూంది"-అని మెచ్చుకోడం ఆమె వీనుల కెంతో యింపుగొల్పింది. అనుకోని విసుకోకుండా అంత మార్పొకసారి తనకు రావడాన్ని కూర్చి ఆమె అబ్బురపడుతూ, విశృంఖలంగా ప్రవర్తించడానికి ఆత్రపడసాగింది. ఐతే, వృద్ధభర్త ఆమెదారికడ్డుపడి, విశృంఖలత్వాన్ని నిమంతలె చూస్తూ తన అధికారాన్ని చలాయించడానికి కఠిన ప్రయత్నాలు చేసినాడు. అధిక ప్రయత్నాలన్నీ, అధిక ప్రసంగాల కన్నదమ్ములే అని గ్రహించే యోగ్యత సుబ్బలక్ష్మికి లేదూ?

పదిహేను మొదలు పందొమ్మిదేళ్ళ వఱకూ, సుబ్బలక్ష్మి కథానాయికలక్షణాలు పట్టించుకోడానికి చాలా శ్రమపడింది. వీళ్ళనూ వాళ్ళనూ అడిగి అందుకనుగుణమైన శిక్షణ పొందింది. కథానాయికీమణుల కవసరమైన గ్రంథాలన్నిటినీ త్రిప్పి, అందులో తనకు సరిపొయ్యే ఉటంకింపులను ఉద్ధరించి, కంఠపాఠం చేసింది.

తారాశశాంక విజయంలోనుంచి:—

"మగడు మగండనంగ మదినుక్కువయౌవ్వనియుందో! కంటికింపగు నతం డెవ్వడో అతడే!"............ విజయవిలాసంలో నుంచి:—

"ఆ సిగ్గరు సిగ్గులే దిటులు చేసిన పిమ్మట నుండవచ్చునే?"—

విల్హణీయం నుంచి—

"అందుం డెక్కడ? చంద్రు డెక్కడ?"...

వేమన శతకరత్నావళిలో ఆమె కధిక సామగ్రి లభ్యమయింది—

"రాళ్ళు జేవురైన రాకులు భ్రమింగవా?"—

"తలలు బోడులైన తలపులు బోడులా?"—ఇత్యాది.


కవిచౌడప్ప శతకంలోనుంచి—

"పగలాడికి ముసలాతడు
మగడైతే దాని చింత మఱియుంతంటా!
జగదీసుడు తానెఱుగును ;"—

చల్ మోహనరంగ పాటలోనుంచి:—

నీకూ నీనాడు లేదూ, నాకూ నానాడు లేదూ"—

ఇటువంటి భాషాభివృద్ధిలో ఆమె ఆరితేరింది. తక్కిన అన్ని విధాల్లోనూ తగిన పాండిత్యం సేకరించింది. తాను స్వయంగా పద్యాలు వ్రాయదలచి, ప్రయత్నం సాగక వదలిపెట్టింది. తిరుపాతి జ్యోతిషం సాధించదలచి, తత్సంబంధంలో

పండితులను ప్రశ్నించి, ఊపిరితిరుగకుండా చేసింది. ప్రస్తుతం తన దారిద్ర్యాన్ని మఱచి, తగిన జత లేదని విచారిస్తూ, తన జన్మలో యేదో ఒక ఘనకార్యం తలపెట్టి, కొనసాగించడానికి ఘోరంగా పోరాడుతూంది. తన్ను మెచ్చుకోగల ధైర్యశాలురే లేరని లోకాన్ని యీసడిస్తుంది. ఆ పూర్వవ్యక్తిత్వం కాదూ?

ఇంతకూ ఒక యువతీరత్నం, కథానాయకి కాదలచుకుంటే, అఖిలజగమూ యేకమై ప్రయత్నించినా, ఆపతరం కాదు.

## 3

సుబ్బలక్ష్మి తారాబలం మంచిదై, భర్తవంక చుట్టాలతో పరిచయం కలిగింది. వాళ్ళందరూ తొల్దొలుత ఆమెను గొప్పగా చూచేవాళ్ళు. రంగూనుమాడు వందల జీతగాడి భార్యనెవరు హీనంగా చూడగలుగుతారు? ఆమె కొన్నాళ్ళు తన పుట్టింటిని మఱచి, అత్తామామలు లేని మెట్టినింట్లో అత్యంత స్వతంత్రురాలుగా మెలగింది భర్త తనకు దాసోహమనేకొద్దీ, అతని నెత్తిన మిరియాలు నూరింది. మొహం మీద ముంగురులు మట్టసంగా కత్తిరించుకొని, రెంపలు దున్నగా గోరుకొప్పుని, చిత్రవిచిత్రమైన వేషాలు వేసింది సగం తెల్లవాళ్ళ సాంప్రదాయాలను అనుకరిస్తూ, తల్లికి తగిన కూతురనిపించుకోడానికి ప్రయత్నించింది. తండ్రిని బహిరంగంగా పదిమందిలో నిరసిస్తూ, తల్లి నెక్కువగా పొగడింది. మగవాళ్ళను కొట్టవచ్చినట్టుండే మొహాన్ని ముప్పూటలా సబ్బుతో తోమి, పౌడరు పులిమి, పెదవులకు రంగులు వేసి, వింత వింత విదేశీ వలిపాలు ధరించి, విభ్రమించను మొదలుపెట్టింది. ఈ చర్యలకు హేతువు వేఱేమీ కాదు; ఆమెకు లభించిన ఐశ్వర్యం అందరకూ ప్రదర్శించడమే!...ఐతే, మూపఱమాత్రం అపార్థాలు చేసి, ఆమె నవహేళనగా చూడడానికి ప్రారంభించింది తుదకు దగ్గఱ బంధువుల్లోనూ యీ వ్యాధి వ్యాపించినందు కామె హృదయంలో ఆగ్రహించింది. సమయం వచ్చినప్పుడు వాళ్లను వేఱుపరచి శిక్షించడానికి కూడా నిశ్చయించుకుంది.

**కుష్ఠు ★ బొల్లి**

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి.

కాలాత్తుగా అబ్బిన ఐశ్వర్యంవల్లనో, యౌవనమదంవల్లనో, రూపరేఖా విలాసాలు మాచుకున్న గర్వంవల్లనో, కేవల స్వాతంత్ర్యవిహారంలో కలిగే ఆనందంవల్లనో? - చెప్పలేము కాని, ఆమెకు అనుకున్న పని సాధించే శక్తిసామర్థ్యాలు అపారంగా వృద్ధిచెందినాయి. బంధువులు మాత్రం యెదుట గౌరవిస్తూ, చాటున చిన్నచూపు చూడడానికీ, యెగతాళిచేసి నవ్వడానికీ, హీనంగా నిరసించి తిట్టడానికి అలవాటుపడినారు. కథానాయకి కాబోయే సుబ్బలక్ష్మికి సామాన్య బంధువుల భూషణ దూషణలతో అక్కఱ లేకపోయింది కాల మెప్పుడు కలిసివస్తుందా అని ఆమె కనిపెట్టుకొని కూచుంది. అంతటి సకల కళ్యాణగుణ సంపన్నురాలు తనయిల్లాలైనందుకు భర్త కూడా దుఃఖపడి లాభం లేదు కనుక, సంతోషించడానికే సర్వథా ప్రయత్నించినాడు.

ఇంతచెప్పి, ఆమె భర్తను వర్ణించక పోవడం అవమానకరంగానూ, చరిత్రకు గొప్ప లోపంగానూ, ఉంటుంది. అతడు సాంప్రదాయకుటుంబంలో పుట్టి, పుట్టుశాస్త్రి కాక పెట్టుశాస్త్రి గానే ప్రసిద్ధికెక్కిన మహామహుడు. ఇంగ్లీషుచదువులో హెచ్చుతరగతులు నచ్చక, తచ్చుతరగతుల లోనే తగినన్ని దండయాత్రలుకొట్టి వదలి పెట్టిన విద్వాంసుడు. కేవల భుజబలంతోనూ, గప్పాలుకొట్టగల నోటిబలంతోనూ జీవితయాత్ర సాధిస్తూ, స్వప్రయత్న లభ్యమైన వ్యాపారసంబంధపు కంపెనీ ఉద్యోగంలో గట్టివాడనిపించుకున్న లౌకికుడు. కష్టపడి సంపాయించే ధనంలో దమ్మిడీ ఖర్చుపడినా ఓర్వలేక, అవసరాలు కూడా మానుకొని అదే పనిగా మూట గట్టిన ఆర్థిక కార్యదక్షుడు. బాల్యం వదలి యౌవనం మొలిచినప్పటినుంచి మగజన్మ సార్థకం కావడానికి మారీచ సుబాహు తంత్రాలన్నిటినీ ప్రయోగించి, మస్తు మంది మగువలతో ప్రకృతివాంఛలు తీర్చుకొని, మానమర్యాదలకూ, దేహదార్ఢ్యానికీ, తిలాంజలు లర్పించిన మార్గదర్శకుడు. బలం తగ్గినా పౌరుషం తగ్గకూడదనే అభిప్రాయంతో, తొలిభార్య మరణానంతరం మలిభార్యను స్వీకరించి, పట్టుదలతో ప్రతాపాలు కొట్టే పరమ యోగ్యుడు. లోపల లొటారమైనప్పటికీ, పైకి పటారంగా నటిస్తూ, పరులయెదుట లొంగక పై చేయిగానే తిరిగే ప్రబుద్ధుడు. పడుచు ప్రాయంలో దాసిగా చూచిన పాప పరిహారార్థం, వృద్ధత్వంలో భార్యను దేవతగా తలచి పూజించే పురుషోత్తముడు. అంతేనా? మాట మాత్రానికైనా భార్యా దూషణ సహించలేని ప్రణయోపాసకుడు!- శాస్త్రి అనే పేరుకు, 'శస్త్రసంబంధి', అనే అర్థం అన్నివిధాలా సార్థకంచేసి తీరగల సరసుడు కాబట్టి, ప్రతిప్రాతఃకాలమూ స్వహస్తంగా క్షౌరంచేసుకుంటాడని యథార్థం తెలిపినందుకు మీ రన్యథా తలంపకూడదు. ఎంతవాడు కానిదే, కథానాయకి కాగల సుబ్బలక్ష్మిని గృహలక్ష్మిగా కోరి తెచ్చుకోగలుగుతాడు?

ఆమె పాదప్రవేశమైనప్పటినుంచే తన భాగ్యం ప్రబలిందని కూడా అతడు పదిమందిలో తప్పెటకొడతాడు.

ఆమెను—'ఆమెగారు'—అని గౌరవంగానూ సంబోధిస్తాడు. అంతటితోనూ తనివి తీరనప్పుడు అమ్మగారనీ, అవిడగారనీ, నోరారా పిలిచి సంతోషిస్తాడు. "ఆమె పేరు మొదట సభలక్ష్మి. ముద్దుపేర్లను మొద్దుపేళ్ళుచేసే ఆంధ్రలోకంలో పుట్టబట్టి సుబ్బలక్ష్మి కావలసివచ్చిం"దని అంగలారుస్తాడు. ఇంతటి అభిమాన ప్రదర్శనానికి బహుమానంగా ఆమె అతన్ని "మాస్టర్!"—అని ముద్దుగా పిలుస్తూ, లోలోపల విధిలేక క్షమిస్తుంది. ఆదర్శప్రాయులైన ఆ దంపతుల వైభవాన్ని చూడలేక, లోకం వెక్కిరిస్తుంది; "పట్టుమంటే పదివేల రొక్కముంటుందేమో? అదేమంత లోకాతీతం? లక్షాధికారులకైనా యింత మిడిసిపాటుండదు. పిల్ల గొప్పతనమేమిటి పాడూ?" అని కూడా ఆక్షేపిస్తుంది. అయితే? వాళ్ళను మాత్రం లోకం లెక్కేమిటి?

## 4

సుబ్బలక్ష్మి కథానాయకి కావడానికి మొదటి మెట్టుగా, వాళ్ళబంధువు లింట్లో ఒక వివాహం జరిగింది. అక్కడి వేడుకలన్నీ ఒక యెత్తు-ఆమె వేడుక ఒక యెత్తు! అందఱి స్త్రీలకూ లేని ప్రత్యేకత ఆమెకు మాత్రమే అన్వయిస్తుంది. కారణమేమంటే తక్కిన కొంత లాబాలగోపాలం సాధారణ కుటుంబాలు చక్కదిద్దుకునే సాంసారిక పద్ధతిలో సంచరిస్తారు. ఆమె తన సహజ కథానాయికత్వాని కనుగుణంగా ప్రవర్తిస్తుంది. లోపల కాగరా తొడిగి, పైన ఉల్లిపొరవంటి ఊదాచీర ధరించి, పలచని బాడీ మీద చేతులులేని సిల్కుజాకెట్ సింగారిస్తుంది శిరోజాలు క్రాపుగా దువ్వి, కడపట సవరాలు పెట్టి జడ వేస్తుంది. అత్తరూ, సెంటూ ఘుమాయించేట్టు అంతటా రాచుకుంటుంది. "నేను పిల్లను. మీరంతా పెద్దలు. నాకూ మీకూ సంబంధమేమి?"మని

నలుగురికీ ఉపన్యసిస్తుంది. కండ్లకద్దాలూ, కాళ్లకు బూట్లూ, చేతికి గొడుగూ సంతరిస్తుంది. కేయేందుకు? అప్పుడే సీమనుంచీ విమానంలో వచ్చి దిగిన దొరసానివలెనే ఉంటుందని అందఱూ అనేమాట! – నా సవరణ యేమంటే, సీమవాళ్ళు తెల్లదొరసానులైతే, ఈమె నల్లదొరసాని

ఆ పెండ్లికొచ్చిన దంపతు లందరినీ ఆమె తలచితలచి చూచింది. ఎవరుపట్టినా యీడూ జోడుగానే ఉన్నారు ఆ భాగ్యం తనకు పట్టకపోయిందే? – అని ఆమె హృదయంలో అగ్ని రాజేంది. ఏదైనా నాటక మాడడానికి సైతం యెవ్వరూ సహాయపడనందున, ఆమె పూర్తిగా పగబట్టింది. కాని, పెండ్లి సందడిలో ఆ సంగతి గుర్తించగలవాళ్లే లేకపోయినారు. "ఏమైనాసరే! నా కోపం తీర్చుకోక తప్ప,"దని ఆమె గట్టిగా ఒట్టు పెట్టుకుంది. ఒక నిరపరాధిని అపరాధిగా మార్చడానికి సాహసించి, అతనిపై కేసు బనాయించి, రహస్యంగా భర్త చెవిలో ఊదింది. ఆభర్త ఆ సమయానికి మోహాంధుడై, అందఱిలోనూ ఆసంగతి ప్రకటించి, అనపరాధిని శిక్షించబోతే, అల్లరి పెద్దదయింది. వక్కాణించబోయి ఇరుకిలపడినట్టుగా, ఆలుమగలిద్దఱూ పెండ్లిల్లు వదలిపెడసరంగా అవతలపడినారు ఐతే, ఆరంభంలోని అపజయం ఆఖరు విజయానికొదిసోపానంగా భావించి, తృప్తిపడింది, సుబ్బలక్ష్మి.


మఱికొన్నాళ్ళకు రెండో ప్రయోగం, వేఱొకచోట విపరీతంగా సాగించింది. పట్టి అమాయకబాలకు డామె ప్రయోగాగ్నికి మిడుతైపోయి మిడికినాడు. అతని యెదుట అంగాంగసౌందర్యమంతా అగపడేట్టు చీరవిప్పికట్టుకుంటూ, రైక విడిచి తొడుక్కుంటూ, పైట జార్చి వేసుకుంటూ, అనేకరకాలుగా ఆకర్షించడానికి ప్రయత్నిస్తే, అతడు నిర్ఘాంతపోయి చూచేవాడు. ఇదంతా యెవ్వరూలేని మూలచాటుల్లో జరిగేది. అందఱూ యింట్లో ఉన్నప్పుడు, ఇద్దఱూ దొడ్లో; అందఱూ దొడ్లో ఉన్నప్పు డింట్లో. ఈ విధంగా మాయలో మునిగి క్రమంగా బాలుడు భావప్రాప్తుడైనాడు; ముఖంలో నెత్తురుబికింది; హృదయ ముబ్బింది; ఒళ్లు వణకింది; సద్యానుభవ మధుర ప్రపంచ మొకటి యెదుట తాండవించింది. దూరంగా ఉండేవాడు జరిగిజరిగి సమీపించడానికి సాహసించినాడు. విచక్షణగల సుబ్బలక్ష్మికొ రహస్యం అర్థమయింది. ఇద్దఱూ ఒకరినొక రానుకొని కూర్చోడమూ, ఆ మాటా యీమాటా ఆడుకోడమూ, నవ్వుమ నవ్వుమ నవ్వడమూ, పరవశులై పండుకోడమూ మొదలయింది. తదుపరి బాలుడు బాలునివలెకాక, ప్రౌఢుడుగా మాఱి, తమ రహస్యం బట్టబయలౌతుందనే భయమైనా లేక, అనుభవా లన్నిటినీ డైరీవ్రాసి, అప్పుడప్పుడూ రహస్యంగా చదువుకో సాగినాడు. తుదకొకనా డతని ప్రారబ్ధం బైటబడితే, యింట్లో పెద్దవాళ్లు చావగొట్టి చెవులు మూసినారు. చేసిన ప్రయత్నం కొంత కొనసాగినందుకు సంతోషిస్తూ, సుబ్బలక్ష్మి ఆ ఊరు వదలింది.

ఇంకా కొంతకాలాని కింకో పెండ్లి తటస్థమయింది. ఆ పెండ్లిలోనూ విశేషమేమీ లేకపోక, సుబ్బలక్ష్మి తనకలాడింది. పెండ్లికూతురుతో కొంత స్నేహితం కలిగించుకొని, ప్రీతిగా సంచరించ, రాత్రికి ప్రక్కనే పడుకొని నిద్రపోయింది తెల్లవారిమాస్తే, పెండ్లికూతురి ఆభరణాలు మాయమైనాయి. అనుమానం సుబ్బలక్ష్మిమీదనే పడింది. ఐతే, తర్జన భర్జనలుచేసి, అడగడానికి అందఱూ భయపడినారు. ఘనకంఠుడైన ఉద్యోగస్థుని భార్య! – నల్లదొరసాని! – అంతటి దర్జాలోఉన్న కథానాయకని కదలించి సామాన్యులు బ్రతుకగలరా?

## 5

ఉద్యోగరీత్యా ఉత్తరహిందూస్థానమంతా గాలించి, శాస్త్రిదంపతులు తుదకు షోలాపూరు చేరుకున్నారు. వివిధ దేశాల్లోని వివిధజాతుల దురలవాటులన్నిటినీ సుబ్బలక్ష్మి సేకరించుకొని, స్వదేశీయుల యెదుట చాలా గొప్పగా నటిస్తుంటే, అందరూ వేళ్ళుమూపి నక్కిరించ నారంభించినారు ఐనప్పటికీ, ఆమె కీర్తి అందరి నోళ్ళల్లో ఆడింది అన్ని భాషల్లో అల్పాల్పమైన పాండిత్యం లభ్యమయింది. జీవిత సార్థక్యానికి చిహ్నాలు పొడసూపినాయి. కథానాయిక కావడానికి అవకాశాలు కూడా లోలెడైనాయి. పరగ్రామంలో ఆమె స్వాతంత్ర్యాన్ని అరికట్టేవాళ్ళు లేకపోయినారు. ఇరవై నాలుగు గంటలూ యెవరు కనిపెట్టుకొని కూర్చుంటారు?

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి




కేశవర్ధని అ. 14; షాంపూ అ. 14. అందరు డీలర్ల వద్ద లభిస్తాయి
లేక సౌత్ ఇండియా కెమికల్స్, క్రాస్‌కట్ రోడు, కోయంబత్తూరుకు వ్రాయండి.

శాస్త్రి ఆఫీసుకు వెళ్ళగానే, సుబ్బలక్ష్మి బజార్లు తిరగడానికి బయలు దేరేది. బండివాళ్ళతో సహా బాగా మాట్లాడేది. దుకాణాల మీదికి వెళ్ళి దుస్తులు బేరమాడేది. ఏమో చేయబోయి యేమో చేసేది. ఆమె మనసులోని ఆందోళనకు గల హేతువేమో తెలిసికోడానికెంతో ప్రయత్నించేది. ఎక్కడో, యేదో తప్పు చేసినట్టుగా ఉండేది. ఆ తప్పేమిటో అర్థమయ్యేది కాదు. అంతా దురదృష్ట భాజనంగా తోచేది. ఆమె నరాలు స్వాధీనంలో లేక, కొట్టుకొని పడినట్టుగా తల్లడిల్లేది. భర్తను భర్తగా చూచుకోడం సాధ్యం కాకపోతే, బిడ్డల తండ్రిగా నైనా చూడడానికి నోచుకోరాదూ?-అనుకునేది.




తన పెండ్లినాడు తల్లిదండ్రులకైనా తృప్తి లేనట్టే ఉండేది. కేవల ధనాని కాశించి, వాళ్ళు తన్ని వృద్ధు కంటగట్టినారు. తానింత కిబ్బడివయసులో ఉండగలిగితే యెంత బాగుండేది? పెండ్లనే నిర్బంధమే లేకపోతే, యీ బాధ పడేదా? ఇన్ని తీరని కోరికల కాస్పదమెక్కడ? తాను సీతాకోకిల చిలుకవలె సింగారించుకొని లాభం? భావిజీవితం అయోమయం — వ్యర్థం - అప్రయోజనం!-త్వరలోనే తానూ ముసలిదై తీరుతుంది. ఒక్కొక్క సంవత్సరం రెక్కలు కట్టుకొని పరుగెత్తుతూంది. తదుపరి చింతిస్తే జరిగిపోయిన కాలం వస్తుందా? ఈ రూపం - యీ పచ్చి జవ్వనం - అడవిని గాచే వెన్నెల! అంతేనా?

తన సుఖాన్ని పాడుచేసి, స్వార్థమైనా సాధించుకోలేక, చప్పరించే శాస్త్రితో యెన్నాళ్ళని వేగడం? అతడు స్వేచ్ఛగా బాల్యయౌవనాల్లో సంచరించి, బంగారు వంటి బలాన్ని పోగొట్టుకోలేదూ? జీవితంలో తమ కవసరాలని తోచినవాటి నన్నిటినీ అనుభవిస్తూ—నోరులేని అబలల గోడు పోసుకుంటూరు మగవాళ్ళు. మగువల పాలిటి శోక బంధప్రపంచాన్ని సృజించిన వాళ్ళు పురుషులు కాకుంటే మరెవరు?—

ఇంతకూ ధైర్యం తెచ్చుకొని, యేదో ఒక ఘనకార్యం చేసి, ప్రసిద్ధికి రాకుంటే, బ్రదుకెందుకూ?

* * *

సుబ్బలక్ష్మి తన జీవితకావ్యంలోని పరాకాష్ఠ - ఉత్తరోత్తరాభివృద్ధి-సాధించడానికై పథకం వేసుకుంది. ఉన్నట్టుండి జబ్బుపడినట్టు ప్రకటించింది. ఇంటి యెదుటనే ఉన్న డాక్టరువంతు వచ్చిపడ్డది. అతడెంత పరీక్షించినా యేమీ అర్థం కావడం లేదు. హృదయం సరిగానే కొట్టుకుంటుంది. మనిషి సుస్థితంవలె కనబడుతుంది. కాని వ్యాధేమిటి?

డాక్టరు మంచి పైలా పచ్చీసులో ఉన్నాడు. అతని సైతెసొక్కపు అందాన్ని గెలుస్తుందా? అంతరంగంలోని ఊహలు గ్రహిస్తుందా? ఏమో? ఇదంతా విచిత్ర నాటకం!-ఆవిడ పగళ్ళు వదలి, చికిత్సకోసం రాత్రిళ్ళు రాకపోకలు మొదలుపెట్టింది. వ్యాధికి చికిత్సకూ అతికినట్టు తోచింది. అంత పెద్దవ్యాధి నతడు కాబట్టి కుదుర్చ గలుగుతున్నాడని శాస్త్రి సంతోష పడ్డాడు. "అబ్బబ్బా! గుండె జబ్బే?- బలహీనమే?" - అంటూ నడుమ నడుమ ఆశ్చర్యాన్ని పెంచుతూ, డాక్టరు సూచించే క్రొత్త సంగతులన్నీ కుతూహలంతో వింటున్నాడు.

ఆమె డాక్టర్ను పొగడితే, తానూ పొగడుతాడు. ఆమెకు శాస్త్రి స్వభావం పూర్తిగా అవగతమయింది. అంతకుముందన్నడూ చూపని అపారప్రేమను వర్షించి, దాసానుదాసుడుగా మార్చసాగింది. హఠాత్తుగా ఉప్పొంగిన యీ వరదలో పడి శాస్త్రి కొట్టుకొనిపోసాగినాడు — ఎక్కడికో? ఆ ప్రదర్శనం నిజమో? స్వప్నమో?-అర్థం కావటంలేదు. ఆడించే ఆట, పాడించే పాటగా కొన్ని నెలలయ్యేప్పటికి, సుబ్బలక్ష్మి విజయభేరి మ్రోగించింది. ఆమె - అనుకోని వినుకోకుండా - గర్భిణి!

బంధువులవరకూ యీ వార్త ప్రాకింది. ఎవ్వరూ నమ్మలేకపోయినారు. "ఏదో జరిగింది! - 'స్త్రీ పుంశ్చ - ప్రభవతి గృహే, తస్య గేహం వినష్టం' - (ఆడది మగాడిమో స్తరుగా యే యింట్లో సమర్థిస్తుందో, ఆ యిల్లు పాడవుతుంది) - అనే శాస్త్రకారుల వచనం సార్థకమైనట్టుంది. ఆయిల్లింక బాగుపడడం కలలోని వార్త," అంటూ కొందరు విమర్శించినారు. కొందరాశ్చర్యాన్ని మాత్రమే ప్రకటించి ఆరోజుకోసం యెదురు చూచినారు. మరి కొందరు ప్రత్యక్షంగా చూస్తేగాని, యే సంగతీ అనగూడదనుకున్నారు.

తొమ్మిది నెలలూ నిండినాయి, తొందరగానే. శాస్త్రి సంతోషానికి పారమే లేదు. అతడు మ్రొక్కిన దేవతలందరూ అనుగ్రహించినారు. ఆడిన తీర్థాలన్నీ పుణ్యాలు కుమ్మరించినాయి. ఆడిపోసుకునేవాళ్ళ ముఖంమీద కొట్టినట్టు, అతని అదృష్టం హఠాత్తుగా ఫలించింది - సుబ్బలక్ష్మి స్త్రీశిశువును ప్రసవించింది.

(36-వ పేజీ చూడండి)


**సువర్ణ మేహ వంగరాజీయం**

బలహీనత, నడుమునొప్పులు, కీళ్ళనొప్పులు, కాళ్లమంటలు, మూర్ఛ, నోటిపూత, రక్తపిత్తము, అతిమూత్రము, మధుమేహము, ధాతునష్టము, జీర్ణించిన గనేరియా, స్త్రీలశ్వేత, రక్తప్రదరములు మొ॥ సమస్తమేహములకు రామబాణము. తులం రు 12/- వి. పి. అ 14.

**ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.**

ట్రెలానీ మారుమాట లేకుండా తుపాకీ తీశాడు.

"జాగ్రత్తగా ఉండండి. ట్రెలానీగారు పేల్చే సమయానికి ఈపక్కకి ఒరగండి. ట్రెలానీగారూ! తుపాకీ కాస్త దబాయించి పట్టుకోండి. పడవ ఏమాత్రం ఊగినా తలకిందు లవుతుంది," అని హెచ్చరించాడు కెప్టెన్.

కెప్టెన్ చెప్పినట్టే మేము ఒక పక్కకి ఒరిగి ఊపిరి బిగపట్టి నిరీక్షిస్తున్నాము. ఓడమీద ఫిరంగి మూతికి దగ్గిరగా ఇజ్రాయెల్ నుంచునివున్నాడు. అతనివెనక మిగతావాళ్లు నుంచున్నారు. ట్రెలానీ ఇజ్రాయెల్ కేసి గురిచూసి తుపాకి పేల్చాడు. కాని వాడు ఆ సమయానికి నేర్పుగా వంగాడు. గుండు వెనకాల మనుషుల్లో ఒకడికి తగిలింది. వాడు నేల కొరిగాడు. ఓడమీదవున్న వాళ్లందరూ "బాబోయ్" అని ఒక్కసారిగా కేకలువేశారు. ఆ కేకలను ప్రతిధ్వనిస్తున్నట్లుగా సిల్వర్ పడవలు వున్న ప్రదేశంనుండి మిగతా కుట్రదారులందరూ కేకలువేశారు. ఒడ్డున వున్న ఒక బోటులోకి కొందరుఎక్కి మా పడవను వెంబడించడానికి ప్రయత్నిస్తున్నారుకూడాను. మిగతా వాళ్లలో కొందరు ఒడ్డునే మాకేసి పరిగెత్తి వస్తున్నారు. కాని వాళ్లుగాని, కుట్రదారుల పడవగాని మమ్మల్ని సమీపించేలోగానే ఒడ్డు చేరుకోగలమనే ధైర్యం మాకున్నది. మా కింకా ప్రమాదకరంగా ఉన్నది హిస్పానియోలాలోని ఫిరంగి ఒక్కటే.

"ట్రెలానీగారూ! మరొకణ్ణి పడగొట్టాలి" అన్నాడు కెప్టెన్.

ట్రెలానీ మళ్ళీ తుపాకిఎత్తి గురిపెట్టాడు. ఈ సారి దెబ్బకు విద్రోహుల్లో ఎవరు కూలిపోయారో చూసే వ్యవధిలేదు మాకు. ఎందుకంటే తుపాకి ప్రేలగానే మాపడవ ఒక్క గంతువేసి మునిగిపోయింది. నేను, కెప్టెను కొంచెం జాగ్రత్తగా ఉండబట్టి నిలదొక్కుకోగలిగాము. మిగిలిన ముగ్గురూ బోటుతో పాటు మునిగారు. కాని ప్రాణనష్టం ఏమీ జరగలేదు. బోటులోఉన్న సామగ్రిమాత్రం నష్టమైంది.

రెండు బారలు యీదేసరికి కాళ్లకు నేల అందింది. పూర్తిగా తడిసిపోయి సాధ్యమైనంత వేగంగా ఒడ్డుకి వచ్చాము. ఒడ్డునే పరిగెత్తివచ్చే తిరుగుబాటు దార్లు మమ్మల్ని ఎదుర్కొనేలోగానే మట్టికోటను చేరుకోవాలని మా ఉద్దేశ్యం. వాళ్లు అంతకంతకు మమ్మల్ని సమీపిస్తున్నారు. మట్టికోట ఇంకా డభ్భయ్ ఎనభైగజాల దూరంలో ఉంది. ఒక వేళ ఈలోగానే వాళ్లెదురుపడితే ఏం చెయ్యాలో మాకు తోచలేదు. నాదగ్గిర, కెప్టెన్‌దగ్గిర మాత్రమే తుపాకులున్నాయి. ట్రెలానీదగ్గిర తుపాకి ఉన్నదిగాని అది తడిసిపోయి పనికిరాకుండాపోయింది. అందుచేత ట్రెలానీ కెప్టెన్ తుపాకిని తీసుకున్నాడు. అబ్రహాంగ్రే దగ్గర ఏ ఆయుధమూ లేకపోవటం చూసి నాకత్తిని అతని కిచ్చాను. ఈవిధంగా సన్నద్ధులమై చెట్లను మరుగుగా చేసుకుంటూ మట్టికోటదిశగా నడవసాగాము.

(ఇంకా వుంది.)

## నిలువుటద్దం

(22-వ పేజీ తరువాయి)

ఎక్కడెక్కడి బంధువులనూ శాలకాహ్వానించినాడు శాస్త్రి. అతని జీవితంలో—అదే మొదటిరోజూ, తుదిరోజూ, అంత ధనవ్యయానికి. వాకిట మేళతాళాలు వాగినాయి. పెండ్లినాడైనా లేని ఆనందం, అప్పుడు తాండవించింది, ఆ దంపతుల హృదయాల్లో. హాలంతా కిటకిటలాడుతూంది. పీటలమీద కూచునే సమయము సన్నమయింది. పురోహితుడు తొందరిస్తూంటే, మొదట సుబ్బలక్ష్మి బిడ్డతో సహా వచ్చి అగ్నికుండాని కెదుట కూర్చుంది. ప్రక్కను ఖాళీపీట కనబడుతూంది. శాస్త్రి కోసల పెట్టె తెఱచి, పట్టుపంచె బయటికి తీస్తున్నాడు. అంతలో 'హలో డాక్టర్!' అన్న మాట వినవచ్చింది. పంచె అట్లనే చేతపట్టుకొని, శాస్త్రి హాలులో అడుగుపెట్టినాడు. అతని కండ్లనే అతడు నమ్మలేకపోయినాడు. ఖాళీపీటమీద గంభీరంగా—తన భార్య ప్రక్కనే ఆసీనుడైనాడు, డాక్టరు!—'కానీ! కావలసిన కార్యకలాపం'—అని పురోహితుడిని తొందరిస్తున్నాడు!—అందరూ వికటంగా తనవంక చూస్తున్నారు!—శాస్త్రి దిగ్భ్రాంతుడైనాడు! అతని చేతిలోనుండి ఆ పట్టుబట్ట క్రిందికి జారింది. సుబ్బలక్ష్మి వెటకారంగా నవ్వుతూ, ఒయ్యారంగా చూచింది. ఆమె కథానాయికత్వం చూచిన వాళ్ళకూ, చూడనివాళ్ళకూ బట్టబయలయింది. ఇది యీనాడు కొంతమందికి నిలువుటద్దమేమో? ★


### నపుంసకతైలం

అంగ, నరములు బలహీనత చెంది చిన్నదైన, తిర్గి యధాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ. 10/కల్డార్ వి.పి. రూ 1-0-0.

ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్,

హైద్రాబాద్, దక్కన్.